విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారీగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 18 నవంబర్ 2024 పేజీలు :4 వేల : 2.00

## తెలంగాణలో నూతన ఈవీ పాలసీ

### ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు




తెలంగాణలో సోమవారం నుంచి నూతన ఈవీ పాలసీ అమల్లోకి తీసుకువస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. జీవో 41 ద్వారా కొత్త ఈవీ పాలసీ అమలు కానున్నట్లు తెలిపారు.గతంలో 2020u2030 ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తీసుకొచ్చారని గుర్తుచేశారు. జీవో నెంబర్ 41 ద్వారా 2026, డిసెంబర్ 31 వరకు ఈ నూతన ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ అమల్లో ఉంటుందని వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజును మినహాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. హైదరాబాద్ పరిధిలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని, ఢిల్లీలా హైదరాబాద్‌లో కాలుష్యం సమస్య తలెత్తకూడదని చెప్పారు. తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలకు పరిమితి లేదని తెలిపారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మార్చాలని ప్రణాళికలు తెచ్చామని చెప్పారు.ఎలక్ట్రిక్ బస్సులు కొన్నట్లైతే , కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర సంస్థల బస్సులకు 100 శాతం ట్యాక్స్ మినహాయింపు చేయాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించాలంటే ఎలక్ట్రిక్ వెహికల్స్?పై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని పొన్నం చెప్పారు. హైదరాబాద్?లో ఇప్పుడున్న మూడు వేల బస్సులు స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తేవాలని సీఎం నిర్ణయం తీసుకున్నారని మంత్రి తెలిపారు. త్వరలోనే సిటీలో మొత్తం ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు నడుస్తాయని, అయితే అందుకు కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యత ఇచ్చి భవిష్యత్ తరాలకు కాలుష్యం నుంచి కాపాడాలని మంత్రి కోరారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్

### సర్వదర్శనానికి 10 గంటల సమయం



తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి వెళ్లే వారికి బిగ్ అలర్ట్. తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. 17 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచివున్నారు.టోకెన్ లేని భక్తులకు సర్వ దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. నిన్న శ్రీవారిని దర్శించుకున్న 73, 179 మంది భక్తులు కాగా.. 25, 602 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఇక నిన్న హుండీ ఆదాయం రూ. 4.03 కోట్లుగా నమోదు అయింది.

## చౌటుప్పల్ లో ఘనంగా కంఠమహేశ్వరస్వామి బోనాలు




చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా కంఠమహేశ్వరస్వామి బోనాలను గౌడ కులస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గౌడ కులస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి సురమాంబకంఠ మహేశ్వరస్వామి ఆలయం వరకు బోనాలను ఊరేగింపు నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, మహిళా కళాకారులు డ్యాన్సులు, డోలు, డప్పుల విన్యాసాలతో వైభవంగా వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కౌన్సిలర్లు, ఆలయ గౌరవ అధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్యగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి




రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చూడాలని, భవిష్యత్ తరాలకు ఆవును అందించేందుకు కృషి చేయాలని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ కోరింది.ఫౌండేషన్?చైర్మన్ జస్మత్ పటేల్, మేనేజింగ్‌ట్రస్టీ రిదేశ్‌జాగీర్దార్, భారతీయ ప్రాణి మిత్ర సంఘం అధ్యక్షుడు జస్రాజ్ శ్రీశ్రీమల్, గోవాట్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు మురళీ మనోహర్ పాలోడ్ తో కలిసి శనివారం రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు వినతిపత్రం ఇచ్చారు.హైదరాబాద్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలోని గోశాలలను సందర్శించాలని కోరారు. గోవులకు గడ్డి, దాణా, మందుల కోసం నిధులు సమకూర్చడంలో సాయం చేయాలని అభ్యర్థించారు. అనంతరం జస్మత్‌పటేల్‌మాట్లాడుతూ.. జంతు సంక్షేమ సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని, మరిన్ని చేపట్టాలని గవర్నర్ సూచించినట్లు తెలిపారు. త్వరలో గోశాలలను సందర్శిస్తానని తెలిపారని, చేతనైనంత సాయం చేస్తానని హామీ ఇచ్చారని వివరించారు.

## బోయిన్ పల్లిలో కల్తీ అల్లం పేస్ట్ స్వాధీనం



పెద్ద మొత్తంలో కల్తీ అల్లం పేస్ట్ ను పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లి రాజరాజేశ్వరినగర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది. 8 మంది నిందితులను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్, బోయిన్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోనీ గోల్డ్ అల్లం వెల్లుల్లి పేస్టు కంపెనీ పేరిట నకిలీ అల్లం వెల్లుల్లి వ్యాపారం నిర్వహిస్తున్న మేనేజర్ మొహమ్మద్ సమీర్ అన్సారీ, పంపిణీదారుడు మహమ్మద్ గుల్రోజ్, అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ ముక్తార్, రంజిత్ కుమార్, మోను కుమార్, బీర్వాల్ సాహు, ఇనాయత్, మహేష్ కుమార్ లను అరెస్టు చేశారు. సుమారు రూ. 4 లక్షల 50 వేల రూపాయల విలువగల 1500 కిలోల వెల్లుల్లి పేస్ట్, 55 కిలోల సిట్రిక్ యాసిడ్, మిశ్రమ యంత్రం, గ్రైండర్ మెషిన్, తూకం వేసే యంత్రం, పాడైన పచ్చి వెల్లుల్లి 40 కిలోలవి 12 బస్తాలు, తేదీలు వేసే 2 స్టాంపులు, 2 ఇంక్ సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పరారీలో ఉన్న నిందితుడు మహ్మద్ షకీల్ అహ్మద్ సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయిన్‌పల్లి రాజరాజేశ్వరి నగర్‌లో సోనీ జింజర్ గార్లిక్ పేస్ట్ ఖార్కానా నిర్వహిస్తున్నాడని, మహమ్మద్ సమీర్ అన్సారీ మేనేజర్‌గా, మొహమ్మద్ గుల్రోజ్ డిస్ట్రిబ్యూటర్ గా, ముక్తార్ కుక్ కమ్ అసిస్టెంట్ మేనేజర్ గా రంజిత్ కుమార్, సోను కుమార్, బిర్వాల్ సాహు, ఇనాయత్, మహేష్ కుమార్ వర్కర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు. కంపెనీ నిర్వాహకుడు కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్నాడని, అది కూడా అపరిశుభ్రమైన స్థితిలో, సిట్రిక్ యాసిడ్ కలిపి వాటిని కుళ్లిన స్థితిలో ఉన్న ప్లాస్టిక్ టబ్‌లలో రోజుల తరబడి భద్రపరచడం, ఆపై ప్లాస్టిక్ కంటైనర్‌లలో ప్యాక్ చేయడం, ఆ ఉత్పత్తులపై నకిలీ స్టాంపులు, లేబుల్ లతో బహిరంగ మార్కెట్లో అక్రమంగా అమ్ముతున్నాడని తెలిపారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. సైదులు, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణరెడ్డి, నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐలు శ్రీనివాసులు, దాసు, పి. జ్ఞానదీప్, సి.రాఘవేందర్‌రెడ్డి, బోయిన్ పల్లి ఎస్సై నాగేంద్రబాబు సిబ్బంది పాల్గొన్నారు. నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు వ్యాపారం నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేసిన సిబ్బందిని టాస్క్ ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సురేంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదు

### లైసెన్స్ రద్దు...రూ. 2.5 లక్షలు ఫైన్




కారు ఉంది కదా అని ఓ ప్రబుద్ధుడు ఎంతో జాలీగా రోడ్డుపై వెళుతున్నాడు. వెనుక ఏ వాహనం వస్తుంది.. అది ఎలాంటిది.. అందులో ఎవరుంటారు.. అనేది గమనించకుండా ఎంజాయి చేస్తూ వెనుక ఉన్న వాహనాన్ని దారిఇవ్వకుండా రయ్‌మని పోతున్నాడు.ఇక అంతే ఈ విషయాన్ని గమనించిన పోలీసులు ఆ కారు యజమానికి షాక్ ఇచ్చారు. ఈ ఘటన కేరళలో జరిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.కేరళలో ఓ కారు ఓనర్‌కు పోలీసులు ఝలక్ ఇచ్చారు. అంబులెన్స్?కు దారి ఇవ్వనందుకు కారు యజమానికి రూ. 2.5 లక్షల జరిమానాతో పాటు అతని లైసెన్స్‌ను రద్దు చేశారు. వైద్యపరంగా ట్రీట్?మెంట్ అత్యవసరమయితే అంబులెన్స్ ల ద్వారా పేషంట్లను ఆస్పత్రికి తరలిస్తారు. జనాల ప్రాణాలను కాపాడే అంబులెన్స్‌లకు ట్రాఫిక్ రూల్స్ఉండవు. ముందు.. వెనుకా ఎలాంటి వాహనాలు ఉన్నా . అంబులెన్స్ వస్తుందంటే దారి ఇస్తారు.కాని ఈ వీడియోలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్తున్నారు. అయితే ఎదురుగా వెళ్తున్న ఓ కారు . అంబులెన్స్ ముందుకు వెళ్లేందుకు దారి ఇవ్వలేదు. అంబులెన్స్ డ్రైవర్ సైరన్ మోగిస్తూనే ఉన్నారు. కాని అదేమీ ఆ డ్రైవర్? చెవికి ఎక్కినట్టు లేదు. అన్ని వాహనాలు దారి ఇవ్వగా.. మారుతి సియాజ్ కారు యజమాని మాత్రం దారి ఇవ్వలేదు. ఈ ఘటనను అంబులెన్స్ లో ముందు కూర్చున్న వ్యక్తి వీడియో రికార్డ్?చేసి సోషల్?మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ గా మారడంతో ... పోలీసులు స్పందించారు. కారు యజమాని ఇంటికి వెళ్లి.. రూ 2.5 లక్షలు ఫైన్‌తో పాటు అతని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసినట్లు సమాచారం అందుతోంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్...



**కూకట్పల్లి, నవంబర్ 17(మన వార్త ప్రతినిధి రమేష్)**
కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో బి ఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా కూకట్ పల్లి డివిజన్ కు చెందిన ఆర్. క్రాంతి కిరణ్ కుమార్ కి సి..యం. రిలీఫ్ ఫండ్రూ. 3 ,50 ,000 / చెక్కును అందచేశారు.

### వివాహ సందర్భంగా ఐదుగురు నిరుపేద కుటుంబాలకు నెల రోజులు నిత్యవసర సరుకులు



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి లక్షట్ పేట సమితి అధ్యక్షులు పాటిబండ్ల ప్రసన్న శ్రీరామమూర్తి గార్ల మేనకోడలు నీరజ హరిబాబు దంపతుల కుమారుడు అనిరుద్ మైన వివాహం(గుంటూరు,) ఈ సందర్భంగా ఆరుగురు కాసె మురళి రాజమ్మ దేవిక శివాజీ సత్యమ్మ విష్ణు వీరు లక్షెట్టిపేట నంబాల ముత్యంపేట గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి 1500 రూపాయల విలువ చేసిన నిత్యవసరకులు అందజేయడం జరిగినది మొత్తం డబ్బులు 9000 ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు గూడూరు వినోద్ శర్మ పెట్టం తిరుపతి నరేందుల ప్రభాకర్ తాటికొండ శ్రీనివాస్ జైన శ్రీనివాస్ పాలకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని క్రీడా పోటీల్లో రాణించాలి




**–కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ...**
**దుండిగల్, నవంబర్ 17 (నా వార్త ప్రతినిధి రాజు)**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ వారు నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెరరేషన్ కప్ 2024 చాంపియన్ షిప్ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ పోటీ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లను వారికి అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని క్రీడా పోటీల్లో రాణించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, మరియు నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

### గ్రంధాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డికి
## శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**దుండిగల్, నవంబర్ 17 (మనవార్త ప్రతినిధి రాజు)**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నూతనంగా నియామకమైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు, బండి శ్రీనివాస్ గౌడ్ గార్లు పాల్గొన్నారు.

### గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా గడ్డమీద సుమన్ గౌడు



**గంభీరావుపేట్ నవంబర్ 17 మన వార్త ప్రతినిధి**
ఎన్నికయ్యారు. మొత్తము 120 మంది సభ్యుల గాను 94 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గడ్డమీది సుమన్ గౌడ్ కు 63 ఓట్లు రాగా, చేరాల యాదగిరి గౌడ్ కు 31 ఓట్లు వచ్చాయి. 32 ఓట్ల మెజార్టీతో అధ్యక్షుడిగా సుమన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా పాపగారి యాదగిరి గౌడ్, సింగారపు బాలా గౌడ్, పాప గారి శ్రీనివాస్ గౌడ్, ఆశయ్య రమేష్ గౌడ్, దమ్మన్నపేట శంకర్ గౌడ్ వ్యవహరించారు.

### 20వ తేదీన వేములవాడ రాజన్న సన్నిధికి తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి



**వేములవాడ, నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శ్రీరాజరాజేశ్వర ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ,ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,ఈవో కె.వినోద్ రెడ్డి, లతో కలిసి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులను ఎక్కడి నుంచి వచ్చారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్,ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్,ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు,ఆలయ,పోలీసు సిబ్బంది ఉన్నారు.

### ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్లాసులు జయప్రదం చేయండి




**–జిల్లాఅధ్యక్షులు కంచర్ల జమలయ్య..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 17 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడ నియోజకవర్గం సుజాతనగర్ మండలం కేంద్రం సిపిఐ కామ్రేడ్ కార్యాలయంలో సుజాతనగర్ మండలం ఏఐటీయూసీ అధ్యక్షులు వీర్ల మల్లేష్ గారి అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ ఈనెల 19 20 తారీకులలో కార్మిక ప్రాంతమైన గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ స్వర్గీయ కామ్రేడ్ బందెల నరసయ్య గారి హాల్లో జరుగుతున్న ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్లాసులు జయప్రదం చేయాలని మండల కార్మికులకి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు జిల్లా కార్యదర్శి పోగులు కోటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భుక్య దసురు బొడ్డు కేశవరావు వీర్ల దుర్గ సురేష్ రాజేందర్ వెంకన్న హనుమంత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లిలో మరణించిన మాజీ ఎంపీపీ,వేర్శగ రఘు,శాత్రాజువల్లెలో మరణించిన,కండే ఎల్లయ్య,గుడిసె,కట్టమీది,పోషవ్వ,వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన ,కూర తిరుపతి,నాగుల సత్తయ్య గౌడ్, వారి కుటుంబాలను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,రామతీర్థపు రాజు, కౌన్సిలర్ గోలి మహేష్,నీలం శేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, వాసాల శ్రీనివాస్, చీటి సంధ్యా రాణి, చిన్న శ్రీనివాస్, గుడిసె శంకరయ్య, ప్రవీణ్ కుమార్, నర్సయ్య,సుధాకర్, కాంతయ్య, మహంకాళి నరసయ్య, ఎం.డీ పాషా, ఎం.డీ సమీర్, వానిక అనిల్, బన్నీ,నరేష్,బాలయ్య, వేముల సందీప్,శీలం విజయ్ యాదవ్,శ్రీనివాస్,సందీప్ తదితరులు.

### కాపుల ఐక్యతకు పాటుపడుదాం ఇతర కులాలను గౌరవిస్తూ మున్నూరు కాపు కులస్తులను అభివృద్ధి పరచుకోవాలి



**–కార్తీక మాస వనభోజనాల్లో మాజీ మంత్రి వనమా...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 17 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పరిధిలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ లో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాసం వనభోజనాల్లో మాజీ మంత్రి వనమా పాల్గొని అందరి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. లికాపులు సంఘటితంగా ఉంటారని ఎవరికి ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాలలో కాపులు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయపరంగా అగ్రగామిగా ఉంటున్నారని, ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణించి కాపుల ఐక్యతను చాటాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతిసారి నిర్వహిస్తూ అందరం ఒక దగ్గరికి వచ్చి కలుసుకునే విధంగా చేసిన పాల్వంచ పట్టణ మండల మున్నూరు కాపు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యడవల్లి కృష్ణ, వనమా రాఘవేంద్రరావు ,బీజేపీ రంగా కిరణ్, కొత్వాల శ్రీనివాసరావు,నూకల రంగారావు, నాయుడు,కాపు సంఘం అధ్యక్షులు రంగయ్య,డిష్ నాయుడు,శ్రీను,బోసు బాబు, పుల్లారావు,రాందాసు, అనిల్ కుమార్,సత్యవతి,పూసల విశ్వనాధం వివిధ పార్టీల నాయకులు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే



**శంకరపట్నం:నవంబర్ 17(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామంలో కరివేద సదాశివరెడ్డి స్మారక క్రికెట్ పోటీలు ఆదర్శ హాస్పిటల్ యజమాన్యం ఆధ్వర్యంలో కీ,,శే,సదాశివరెడ్డి కుమారుడైన కరివేద సత్యనారాయణ రెడ్డి నిర్వహించారు. చింతగుట్ట గ్రామానికి చెందిన సదాశివరెడ్డి హైబ్రిడ్ సీడ్ వంగడాల వ్యాపారం చేసేవాడని మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన వార్డ్ మెంబర్ గా,ఉప సర్పంచ్ గా, సీడ్ ఆర్గనైజర్ గా పలు సేవలు అందించారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ స్మారక క్రికెట్ పోటీల్లో మొగిలిపాలెం కు చెందిన క్రికెట్ టీం విజేతగా నిలిచింది,తురకల మద్దికుంట రన్నరప్ గా నిలిచింది విజేతలకు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బహుమతులు ప్రధానం చేశారు. గెలుపుకు ఓటమి తుది మెట్టు అని కవ్వంపల్లి సత్యనారాయణ ఓడిన టీమ్ లకు సూచించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య,బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపెల్లి తిరుపతి,కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి,నాయకులు కీసరి సంపత్,వెంగళ శ్రీనివాస్, మానకొండూరు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షారుక్, యువజన కాంగ్రెస్ నాయకులు అజయ్,అయాన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మఫ్టీలో ఉన్న ఏఎస్ఐ మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ల ఔదార్యం




**మహబూబ్ నగర్. నవంబర్ 17.(మన వార్త ప్రతినిధి)**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గ్రూప్–3 పరీక్ష రాసెందుకు వచ్చిన ఓ విద్యార్థిని పరీక్ష సమయానికి కొన్ని క్షణాలు మాత్రమే ఉండటం తో పరుగులు పెడుతూ కేంద్రం సమీపం లో చేరుకొని .. శక్తి లేక నీరసంతో కేంద్రానికి పది అడుగుల దూరంలో కింద పడబోతుండగా.. ఆపన్న హస్తం లా ముఫ్తిలో ఉన్న స్పెషల్ బ్రాంచ్ %ూూ×% వెంకట్రములు ఆమెను కిందపడకుండా మెరుపువేగంతో కాపాడారు. మరోవైపు పరీక్ష కేంద్ర గేట్లు మూసివేస్తుడం తో ఆమెను కేంద్రం లో పంపించి మహిళా పోలీస్ లతో మంచినీటిని అందించారు. ఇంకో అభ్యర్థిని కూడా ఒక పరీక్ష కేంద్రానికి బదులు ఇంకో పరీక్షా కేంద్రానికి వచ్చి టెన్షన్ పడుతుంటే అది గమనించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య %ఎజ%1369 సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్చడం జరిగింది. ఒక్క క్షణం ఆలస్యం అయిన ఆ అభ్యర్తులు పరీక్ష రాసే అవకాశం కోల్పోయెవారూ. పరీక్షా కేంద్రం లోపలి వెళ్ళిన ఒక నిమిషం తేడాతో అధికారులు గేట్లు మూసివేయడం జరిగింది. 9.30 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులను అధికారులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పోలీస్ లు అంటేనే కాఠిన్యం అంటారు.. కాని వారిలో కాఠిన్యం మాటున కరుణ దాగి ఉంటుందని ఈ ఘటన కళ్లకు కట్టింది. వీరి ఇరువురి సేవలు ప్రశంసనీయమైనవి. అభ్యర్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సహాయ చర్యలు అత్యంత ముఖ్యమైనవి. స్పెషల్ బ్రాంచ్ వెంకత్రములు మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య గార్లను ప్రశంసించిన జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్.

## నేడు కడ్తాల సింగల్ విండో సబ్ సెంటర్ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**–వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాక...**
**నవంబర్17 మన వార్త ప్రతినిధి**
డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా వెల్లడి నేడు అనగా తేదీ 18 – 11 – 2024 నాడు కడ్తాల సింగల్ విండో సబ్ సెంటర్ ఆవరణలో ఆమనగల్ సింగల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 10:00 గంటలకు ప్రారంభించనున్నట్లు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నారని స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వ్యవసాయ అధికారులు, ప్రత్యేక అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతన్నలు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వరి క్వింటాలుకు రూ. 2330 మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు. రెండో రకం వరి ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ . 2300 పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు గాను ప్రోత్సాహకంగా రూ. 500 అందివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరి ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతన్నలకు అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు వరి ధాన్యం అమ్మి లబ్ధి పొందాలని సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తాసూచించారు. ఈసమావేశంలో ఆమనగల్ సింగల్ విండో వైస్ చైర్మన్ ధోనాదుల సత్యం, జోగు వీరయ్య, సిఈఓ దేవేందర్ ఉన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...



**-ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు..**

**లక్షెట్టి పేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**

లక్షెట్టి పేట మున్సిపాలిటీ లోని ఆంర్‌బి అతిథి గృహం ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్మి సన్నాలకు బోనస్ ఐదువందల రూపాయలు పొందాలని అన్నారు. ఈ యాసంగి పంటకు సాగునీరు అందిస్తాం రైతులు సాగుకు సమాయత్తం కావాలి అని పిలుపునిచ్చారు, నియోజకవర్గం లో కొత్తగా నాలుగు లిఫ్ట్ లకు త్వరలో మోదెల, ద్వారక, గుడిరేవు, హాజీపూర్ లలో ఈ లిఫ్ట్ లకు భూమి పూజలు చేస్తామని అన్నారు, అభివృద్ధి కి అడ్డొచ్చే ఎవరైన వదిలిపెట్టేది లేదని వారికి ప్రజలే భుద్ధి చెబుతారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో వెనక్కి తగ్గేదిలేదని విద్యా వైద్యం పై ముందు చూపుతో విజన్తో ముందుకు వెళ్తాం అని అన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును కలిసిన కర్కపట్ల గ్రామస్తులు



**గజ్వేల్ నవంబర్ 17(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కర్కపట్ల గ్రామస్థులు ఆదివారం రోజున ఎంపీ రఘునందన్ రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కర్కపట్ల గ్రామ మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావుకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలోని పురాతన దేవాలయం అయినా మత్తడి మైసమ్మ తల్లి దేవాలయంకు 2 ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతుందని, గతంలో ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్ కోసం గ్రామంలోని భూములను సేకరించి రెండు ఎకరాల భూమి మత్తడి మైసమ్మ దేవాలయం కోసం కేటాయించడం సంతోషకరమే అయినప్పటికీ ప్రస్తుతం జోథస్ కంపెనీ యాజమాన్యం అక్రమంగా ముత్తడి మైసమ్మ దేవాలయంలో కంపెనీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఆ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి గతంలో గ్రామస్తులకు ఇచ్చినటువంటి మాట కోసం న్యాయం చేసే విధంగా పాటుపడాలని ఎంపీ రఘునందన్ రావుకు కరకపట్ల గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాలే మహేందర్,దారం గురువారెడ్డి,శ్రీశైలం, రాళ్ల బండి బాలకృష్ణ, పంజా మధు, సాయికిరణ్,ఉదయ్, బైరగోని నర్సింలు,మధు, నర్సింలు, కర్కపట్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ శత వారోత్సవాల్లో భాగంగా సభ్యత నమోదు కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 17 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండలం నందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివ రావు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష ఆదేశాల అనుసారం భారత కమ్యూనిస్టు పార్టీ శత వారోత్సవల్లో భాగంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దశ్రు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి పాపారావు ఎంపీటీసీ మూడు గణేష్ బొడ్డు కేశవరావు భూక్య శ్రీను కొమరి కృష్ణ ,భూక్య రవి భూక్య రాజేష్ రాథోడ్ గడ్డం రాజేందర్ కసనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు లో వారసంత ప్రారంభం..



**ఇల్లంతకుంట,నవంబర్ 17( మన వార్త):**

ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఆదివారం వారసంతని గ్రామస్తులు ప్రారంభించారు. వారసంత ఏర్పాటుకు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ప్రజల విజ్ఞప్తి మేరకు తీర్మానం చేసి వారసంత నిర్వహించుకోవడానికి వ్యాపారస్తులకు ఎలాంటి డబ్బులు చెల్లించకుండానే అమ్ముకొనుటకు అనుమతి ఇచ్చినట్లుగా కొక్కుల దేవేందర్ తెలిపారు. ప్రతి ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి వారసంత నిర్వహించడం జరుగుతుందని దీనికి కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు పూర్తిగా సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం వారసంత ఏర్పాటుకు గత పది రోజులుగా కృషిచేసి వారసంతాను ప్రారంభించిన కొక్కుల దేవేందర్ ని గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేనుకుంట్ల లచ్చయ్య, మాజీ ఎంపిటిసి నేరెళ్ల కుమారస్వామి,జెకె,ముస్తఫా,రామకృష్ణ, విజయ్,చిరంజీవి,రెడ్డి సారంగం,జయమూర్తి,మహిపాల్,శివ,సతీష్,రమేష్,నరేందర్,సంజీవ్,సత్యం,హనుమంత్,రాజవీరు, రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలుగా నివాసముంటున్న వృద్ధాశ్రమ వాసి మృతి..



**-అన్ని తానై అంతిమ సంస్కారాలు నిర్వహించిన నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్..**

**గంభీరావుపేట నవంబర్ 17 మనవార్త ప్రతినిధి**

ఏ దిక్కు లేని వాళ్ళకి ఆ దేవుడే దిక్కని నమ్మి వచ్చిన అనాధ వృద్ధాశ్రమ వాసి రవీందర్ అనారోగ్యంతో ఆదివారం రోజున మృతి చెందాడు. అనాధ వృద్ధాశ్రమం స్థాపించినప్పటి నుండి 18 సంవత్సరాల నుండి వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్న రవీందర్ కు అన్ని తానై స్వయంగా అంత్యమ సంస్కారాలు నిర్వహించి మానవతా మూర్తికి మరో ప్రతిరూపంగా మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమ నిర్వాహకులు నర్సయ్య గౌడ్ ఆదర్శంగా నిలిచారు. మండల కేంద్రంలో గత 18 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం పొందకుండా విరాళాలు సేకరించకుండా ఆత్మీయల సహకారంతో స్వయంగా అన్నీ తానే అనాధ వృద్ధులను ఆదరించి అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పిస్తూ స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మా అనాధ అభాగ్య వృద్ధాశ్రమంలో గత 18 సంవత్సరాల నుండి నివాసముంటున్న రవీందర్ కు 15 సంవత్సరాల నుండి బీపీ షుగర్ రావడంతో అప్పటినుండి ఇప్పటివరకు అన్ని రకాల సేవలు స్వయంగా నిర్వాహకులు నిర్వహించారు.గత మూడు నెలల నుండి బిపి షుగర్ ఎక్కువ కావడంతో మంచానికే పరిమితం కాగ కాలుకి గాయం అవ్వడంతో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణ కామారెడ్డి లోని డాక్టర్ మక్బూల్ డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ శ్రావణ్ మండల కేంద్రంలోని ఆర్ఎంపి మల్లేశం యాదవ్ లు పలు రకాల వైద్య సేవలుఉచితంగా అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రవీందర్ కు వైద్య సేవలతో పాటు నర్సయ్య గౌడ్ స్వయంగా అంతిమ శ్వాస వరకు సేవలు అందించారు. మానవతా సంబంధమే పవిత్రమైనదిగా భావించి స్వయంగా రవీందర్ కు అంతిమ సంస్కారాలు లాంఛనంగా నిర్వహించారు. ఇప్పటి వరకు ఆశ్రమంలో 27 మంది చనిపోగా నరసయ్య గౌడ్ స్వయంగా దహన సంస్కారాలు నిర్వహిస్తూ వస్తున్నాడు. ఈ సందర్భంగా రవి మృతి పట్ల నిర్వాహకులు నరసయ్య గౌడ్ స్పందిస్తూ1000 అశ్వమేధ యాగాల కన్నా లక్ష దేవాలయాలు దర్శన భాగ్యం కన్నా అనాధ శవం అంతిమ సంస్కారం వల్ల కలిగే పుణ్యం పవిత్రమైందని అన్నారు అభాగ్యులను ఆదుకోవడం ఆదరించడం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు రవి మృతి పట్ల వృద్ధాశ్రమంలోని వృద్ధులందరూ శోకసముద్రంలో మునిగిపోయారు రవి దూరపు బంధువులు రోధిస్తూ చిన్నప్పటినుండి మాకు ఎన్నో సేవలు చేశారు గాని నరసయ్య గౌడ్ కి మాత్రమే సేవ చేసే అదృష్టం కలిగిందని శోకసముద్రంలో మునిగిపోయారు నరసయ్య గౌడ్ సేవా భావానికి పలువురు మానవతావాదులు ప్రశంసలు అందిస్తూ ఆదర్శమూర్తిగా అభినందించారు ఈ అంత్యక్రియలో పాల్గొని మానవతావాదులు ఎడబోయిన రాజు ఏగదండి స్వామి మహమ్మద్ హమీద్ చేపూరి సంతోష్ చారి బొంగు మల్లేశం యాదవ్ గుడికాడి మహేష్ యాదవ్ కొత్తపల్లి నర్సింలు గుడి కాడి కుమార్ ప్రభాకర్ సింగారం హెల్పింగ్ హాండ్స్ నాగరాజ్ రాజు శ్రీహరి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయడంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాల వైఫల్యం




**-ఐఏల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్..**

**మహబూబ్ నగర్. నవంబర్ 17.( మన వార్త ప్రతినిధి)**

ఆదివారం నాడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇండియన్ అసోసియేషన్ లాయర్స్ యూనియన్ మహాసభలు జిల్లా అధ్యక్షులు బి పరమేశ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ విచ్చేసి వారి సందేశం ఇచ్చారు, ఇట్టి మహాసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నా కూడా నేటికీ వారి రక్షణ చట్టం తీసుకురావడంలో పాలకవర్గాలు వెనుకంజ వేస్తున్నారని వారు ఎద్దేవా చేశారు, దేశ స్వాతంత్ర పోరాట కాలం నుంచి మొన్న జరిగిన తెలంగాణ పోరాటంలో కూడా న్యాయవాదుల పాత్ర అమోఘమైనది, కానీ వారిపై జరుగుతున్న దాడులకు రక్షణ లేకుండా పోయిందని వారు వాపోయారు, నేటికి న్యాయవాదులు తమ వృత్తిని నిర్వహిస్తూనే సామాజిక అంశాల పట్ల వారి కృషి అమోఘమైనదని వారు అన్నారు, భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పాలకులు వెనుకంజ వేస్తున్నారని వారు అన్నారు, సెక్షన్ 41 సిఆర్పిసి ని తక్షణ ఎత్తేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, దీంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారని వారన్నారు, జూనియర్ న్యాయవాదులకు 5000 రూపాయలు ప్రతినెల ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హెల్త్ డెత్, బెనిఫిట్ స్కీమ్స్ ను 20 లక్షల పెంచాలని వారు డిమాండ్ చేశారు, ప్రతి జిల్లాలో ఇండ్లు లేని న్యాయవాదులకు ఇండ్లు కేటాయించే టట్లు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు హైదరాబాద్ లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని వారు అన్నారు, రాష్ట్రంలో జిల్లా కోర్ట్స్ కు నూతన భవనాలను తక్షణ నిర్మించాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు, న్యాయవాదుల వృత్తి రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అన్నారు,ఐ ఏ ఎల్ సంఘం ప్రజాస్వామిక వాదులతో ఏర్పడిన సంఘమని స్థాపించిన వారిలో జస్టిస్ కృష్ణ అయ్యర్, జస్టిస్ పిఎన్ భగవతి, జస్టిస్ డిఎన్ దేశాయ్, జస్టిస్ చిన్నపరెడ్డి మరియు సి పద్మనాభరెడ్డి ముఖ్యులు, వారి ఆశయ సాధనలో ఐఏఎల్ సంఘాన్ని బలపరితం చేయాలని ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తులో పాల్గొన్న న్యాయవాదులను ఉద్దేశించి వారు అన్నారు.మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు తమ వృత్తి పట్ల నిబద్ధతతో ఉండి వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో బిర్ విల్సన్,బి రాము, దత్తాత్రేయ, రమేష్, ఆర్ఆర్ మన్యం, శేఖరయ్య, జేసీ కుర్మయ్య, నిరంజన్, సలీం, వెంకట్రావు, జగదీష్, రాజు, చేతను, ఎన్ వి మహేష్, నరసింహ, రామకృష్ణ గౌడ్, ఉబేద్, సజ్జత్ అమేద్, వేణుగోపాల్ గౌడ్, శివరాం తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సిఎం సభా ఏర్పాట్లలను పరిశీలించిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క



**హనుమకొండ నవంబర్ 17(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** ఈ నెల 19వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి బహిరంగసభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండ సురేఖ, సీతక్క,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమీషనర్ అశ్విని, ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ కుచన రవళి, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన




**-వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు గుండె వైద్య చికిత్సలు చేసిన వైద్యులు...**

**-మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ %d% మాతృ శ్రీ హాస్పిటల్ వేములవాడ వారి సౌజన్యంతో నిర్వహణ...**

**-వైద్య శిబిరం విజయవంతం చేసిన ప్రజలకు డాక్టర్ చికోటి సంతోష్ కుమార్ కృతజ్ఞతలు...**

**వేములవాడ నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ %d% మాతృ శ్రీ హాస్పిటల్ వేములవాడ వారి ఆధ్వర్యంలో నేడు ఆదివారం పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించినట్లు మాతృ శ్రీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని గుండె, ఈసీజీ, 2డి ఎకో మొదలగు పరీక్షలు నిర్వహించుకుని అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. కరీంనగర్ హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే అధునాతన సౌకర్యాలతో మాతృశ్రీ ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు వివరించారు. కావున స్థానిక ప్రజలు ఆస్పత్రి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వైద్య బృందం సిబ్బంది, మాతృశ్రీ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలి



**–కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాయిని పరిశీలన..**

**హనుమకొండ నవంబర్ 17(మన వార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** కాళోజీ కళాక్షేత్రం మిగిలిన పనులు మొత్తం రేపటికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి సందర్శించి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి గారు ఈనెల 19వ తారీఖున కళాక్షేత్రం ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలిపారు. కళాక్షేత్రంలో ఏమైనా చిన్న చిన్న పనులు ఫినిషింగ్, ఎలక్ట్రిసిటీ, ఫౌంటెన్ మొదలైన పనులు రేపటికల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు తో కలిసి హాలులోని ఎలక్ట్రిసిటీ, సౌండ్ సిస్టం పరిశీలించారు. ప్రారంభోత్సవం రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అక్కడ అధికారులకు ప్రారంభోత్సవం సందర్భంగా చేయవలసిన పనులపై సూచనలు చేశారు. అనంతరం పక్కనే ఉన్న హయగ్రీవా చారి మైదానంలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ సందర్శించి అక్కడ ఉన్న అధికారులతో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జి డబ్ల్యు ఎం సి మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగలా వెంకటరామిరెడ్డి,కమిషనర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మి జెండా పండుగ..



**జమ్మికుంట, నవంబర్ 17( మన వార్త):**
జమ్మికుంట లారీ డ్రైవర్స్ అండ్ క్లినర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ లోని కొరపల్లి రోడ్డు లో "గ్యార్మి జెండా పండుగ" ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా"హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో పాటు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సంధ్బంగా వోడితల ప్రణవ్ కు లారీ డ్రైవర్లు, క్లీనర్ల సమస్యలను తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని మీ సమస్యల పరిష్కార దిశగా పనులు చేస్తామని ప్రణవ్ హామీ ఇచ్చారు. లారీ డ్రైవర్స్ అసోసియేషన్ తరుపున ప్రణవ్ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, భోగోని వీరన్న గౌడ్,సుంకరి రమేష్, పూల్లూరి సదానందం,తో పాటు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ సభ్యులను డైరెక్టర్లను,లారీ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు సన్మానం చేశారు.

## సీఎం పర్యటనను అడ్డుకుంటాం..




**–బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాలు..**
**కరీంనగర్,నవంబర్17( మన వార్త):**
ఈ నెల 25న జరిగే సీఎం పర్యటనను అడ్డుకుంటామని బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాలు ప్రకటించారు. ప్రస్తుతం విద్యా రంగ సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిదొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. నగరంలోని బీసీ సంక్షేమ కార్యాలయంలో బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఈనెల 25 న జరిగే సీఎం పర్యటన సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు,నిరసన కార్యక్రమంతో సీఎం రేవంత్ రెడ్డి ని అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ , జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదన్నారు. రాష్ట్రంలో 8 వేల కోట్ల వరకు స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బిసి, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం వలన తెలంగాణ రాష్ట్రంలో అనేకమైన సమస్యలు కూరుకుపోయాయన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి రాష్ట్రములో ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోకల విజయ్, కొట్టే శివ, బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ కార్పొరేషన్ పలుకాలనీ లో నేడు కరెంట్ నిలిపివేత



**మేడిపల్లి, నవంబర్ 17, మన వార్త**
విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా 18వ తారీఖు సోమవారం రోజున పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. హేమా నగర్ ఫీడర్ లోని గాయత్రి హిల్స్, వాసవి నగర్, మల్లయ్య నగర్, సప్తగిరి కాలనీ, రెడ్డీస్ కాలనీ, తిరుమల మెడోస్, హేమా నగర్, సాన్వి అపార్ట్మెంట్ లలో ఉదయం 11.00 గంటల నుండి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించవలసిందిగా విద్యుత్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## నాణ్యతతో సిసి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి



**నవంబర్ 17 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ హెడ్మాసత్యం కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీ 22వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. 22వ వార్డ్ కౌన్సిలర్ భోజి రెడ్డి. మున్సిపల్ చైర్మన్ హెడ్మాసత్యం కృషి వల్ల సిసి రోడ్డు ప్రారంభించడం జరుగుతుందని చైర్మన్ సత్యం కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్ ఎడ్మా సత్యం మాట్లాడుతూ సీసీ రోడ్ పనులను ఎంతో నాణ్యతగా త్వరిత గతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భోజిరెడ్డి కాలనీవాసులు తదితరులు ఉన్నారులి

## నిరుపేద యువతి పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి



**ఇల్లంతకుంట నవంబర్: 17 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన క్రీఎం శేఎం ఎర్రోజు. బ్రహ్మ చారి – స్వరూప,వారి పుత్రిక. (అనూష) ఈనెల 17వ తేదీన పెళ్లి తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది అప్పటినుంచి తల్లి సంపాదన మీదే కుటుంబం నడుస్తుంది. ఈ నిరుపేద కుటుంబానికి బి టి ఆర్ ఫౌండేషన్ వారు తెలుసుకొని. (అనూష-సంతోష్)కుమార్ వివాహానికి. టేక్ మంచాలు. 10.000 పది వేల రూపాయల వస్తువులను బి టి ఆర్ ఫౌండేషన్. ద్వారా సహాయం అందజేసిన బెంద్రం. తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహాలకి ఎల్లపుడు సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు. గ్రామాలలో యువకులు ,సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు. బండారి రాజు. అంతగిరి. హరికృష్ణ. పర్శ ఐలయ్య గంగం అనిల్ గజ్జల శ్రీనివాస్ గంగం భారత్వ. మహమ్మద్ సలీం. బొంగోని శ్రీనివాస్. మహేష్. తదితరులు నూతన వధువువరులను ఆశీర్వదించినారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి నియామకం



**ఇల్లంతకుంట నవంబర్: 17 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా నియామకం చేస్తూ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ ప్రకటలలో తెలిపారు. ఈ సందర్భంగా యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన. మనకొండూర్ శాసన సభ్యులు శ్రీ కవ్వంపెల్లి సత్యనారాయణ. రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్. జిల్లా చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్. వీరందరికీ ధన్యవాదాలు. తెలియజేశారు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి న్యాయపరమైనటువంటి సమస్యల గురించి పరిష్కారానికి తోడ్పడుతానని తెలియజేశారు.

## కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలి...



**–వెలిచాల సాధన సమితి నేతల వినతి...**
**కరీంనగర్ నవంబర్ 17 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సుదీర్ఘ కాలం పాటు ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా పని చేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన, కరీంనగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత నాయకుడు వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై సునీల్ రావు తో పాటు పలువురు ముఖ్య నేతలకు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతి పత్రాలు అందజేశారు. తిమ్మాపూర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, కరీంనగర్లో గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుకు వినతి పత్రాలు అందజేశారు. జగపతిరావు అందించిన సేవలకు గానూ మానేరు రివర్ ఫ్రంట్ కు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని వివరించారు. మార్క్ ఫెడ్ చైర్మన్ గా రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేశారని, వారి అభ్యున్నతికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసిన ఘనత జగపతి రావుకే దక్కుతుందని పేర్కొన్నారు. జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా, 1989 నుంచి 1994 వరకు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. అనేక బృహత్తరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పేరు గడించారని గుర్తు చేశారు. అదేవిధంగా మాజీ మేయర్ డి. శంకర్,మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, కాంగ్రెస్ సీనియర్ నేత ఆకారపు భాస్కర్ రెడ్డికి కూడా వెలిచాల సాధన సమితి ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. వారు కూడా తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

### ఈనెల 19వ తేదీన, జిల్లా కేంద్రంలో,జరిగే జిల్లా సిపిఎం పార్టీ మహాసభలు

## కార్మిక వర్గం తరలివచ్చి విజయవంతం చేయండి




**బోయిన్పల్లి నవంబర్ 17 ( మన వార్త ప్రతినిధి శ్రీధర్ )**
బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ నాయకుల పిలుపు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఈ నెల 19న జరిగే జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని మండల నాయకత్వం తరఫున కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరుగుతుంది. జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథి గౌరవ నీయులు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్, తమ్మినేని వీరభద్రం, మరియు అతిధులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, పాలడుగు భాస్కర్, అలాగే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పేట్ల స్కైలబ్ విచ్చేస్తున్న సందర్భంలో విజయవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకత్వంతరపున ,కోరుతున్నాము. ఈ కార్యక్రమములో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గురుజాల శ్రీధర్, నాయకులు, సింగిరెడ్డి శంకర్, ఎర్ర నాగరాజు, అనుముల రవి, ఆవుల రాములు, కడుదులరవి తదితరులు పాల్గొన్నారు.